


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 24 సెప్టెంబర్ 2025

పేజీలు : 12


# అమరవాది చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలి

**మాజీ కౌన్సిలర్ జిలకర మహేష్**

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదో, ఆరోవ వార్డులలో అమరవాది వాగు, చెరువు వద్ద బతుకమ్మ ఘాటు ఏర్పాటు చేయాలని కోరుతూ ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ జిలకర మహేష్ మంగళవారం క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు కు వినతిపత్రం అందజేశారు.వినతి పత్రంలో అమరవాది వాగు, చెరువు వద్ద మెట్లు నిర్మించి బతుకమ్మ ఆడుకునే ప్రదేశంలో స్టోన్, డస్ట్ లైటింగ్ తో కూడిన ఏర్పాట్లు చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి బతుకమ్మ నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని తెలియజేయడం జరిగిందన్నారు.



# పొరుగు సేవల పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**




కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి

పొరుగు సేవల పద్ధతిన కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో 6 నెలలు (మార్చి 31, 2026) వరకు పని చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. 1 పబ్లిసిటీ అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్, 1 వీడియో కెమెరామెన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఫోటోగ్రాఫర్ పోస్టుకు 10వ తరగతి సమానమైన విద్యార్హత కలిగి ఉండి పరపతి కలిగిన ఫోటో స్టూడియో నందు 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలని, వీడియో కెమెరామెన్ పోస్టునకు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల నుండి సినిమాటోగ్రఫీ డిప్లొమా సమాన అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 26 -09-2025 వ తేదీలోగా అర్హత గల అభ్యర్థులు తగు ధ్రువపత్రాలు జత చేసి దరఖాస్తులను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ పనివేళలలో సమర్పించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# సింగరేణి గ్రాస్ లాభాలపై బోనస్‌ను ప్రకటించాలి

కాంగ్రెస్ కార్మికులకు మంచి చేయకపోగా, రౌడీయిజం చేస్తున్నదది

జాగృతి భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది సింగరేణి కార్మికులు నిర్ణయించాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎచ్ఎంఎస్ గౌరవ అదుక్షురాలు కల్వకుంట్ల కవిత






# ఎస్పీఎం కంపెనీలో స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి**

**డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం**



వాంకిడి,సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి )

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతావుంది ఉన్న ఒక పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి ఉద్యోగాలను భర్తీ చేస్తున్నరని డివైఎఫ్ఐ కొమరం భీం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం జిల్లాలో రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతుందని పరిశ్రమలు లేక ఇతర జిల్లాలకు వెళ్లి పని చేయాల్సి వస్తుందని జిల్లాలో ఉన్నటువంటి యువత నిరుద్యోగ సమస్య తో సతమవుతుంటే స్థానికంగా ఉన్న ఒక్క పరిశ్రమ లో యజమాన్యం ఇతర రాష్ట్రాల నుండి వర్కర్స్ ని తీసుకువచ్చి స్థానిక యువత కి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ లు చొరవ తీసుకుని యజమాన్యం తో మాట్లాడి స్థానిక యువతకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని డివైఎఫ్ఐ గా కోరుతున్నం లేని పక్షం లో స్థానిక యువత ను కలుపుకొని పరిశ్రమ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం నిఖిల్ , జిల్లా సహాయ కార్యదర్శి వడ్లురీ శ్రీకాంత్ ఆత్మకూరు సతీష్ నాయకులు తిరుపతి పాల్గొన్నారు.

# మంచిర్యాల లో మహా బతుకమ్మ వేడుకలకు మంత్రి గడ్డం వివేక వెంకటస్వామికి ఆహ్వానం



మంచిర్యాల ,23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 24న నిర్వహించనున్న “మహా బతుకమ్మ” వేడుకలకు హాజరుకావాలని గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి నాయకులు కోరారు. మంగళవారం మంత్రి వెంకట స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించి మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు చుంచు రాజ్ కిరణ్, కే. రవీందర్, డి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఫ్యామిలీ డే వేడుకలు.



మందమర్రి , సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):

మందమర్రి ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా సోమవారం సాయంత్రం ఫ్యామిలీ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, ఏరియ సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. మహిళా ఉద్యోగులు, కార్మిక కుటుంబాల మహిళలతో కలిసి శ్రీవాణి రాధాక్రిష్ణ బతుకమ్మ ఆట పాటలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాక్రిష్ణ మాట్లాడుతు బతుకమ్మ ప్యామిలీ డే ఆట పాట కార్యక్రమానికి సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబీకులకు, అధికారులకు, సింగరేణి కార్మిక సంఘం నాయకులకు, సేవా సమితి సభ్యులకు, మహిళలకు పిల్లలకు, ప్రజలకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ, దసరా శు భాకాంక్షలు తెలిపారు. సింగరేణి సి అండ్ ఎండీ బలరాం ఆదేశాల మేరకు సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ డే ఆటపాట వేడుకలను అందరు కుటుంబ సభ్యులు ఒక్క దగ్గర చేరి ఆహ్లాదంగా గడపాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బతుకమ్మ ఆట పాట కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మిక ఉద్యోగుల కుటుంబాలు తరలి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం బతుకమ్మ ఆట, పాట, డ్యాన్సుల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టూ జిఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి ఏరియా జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, సీనియర్ పి.ఓ శంకర్, అన్ని గనుల ప్రాజెక్ట్ అధికారులు, మేనేజర్లు, మరియు సంక్షేమ అధికారులు, మహిళలు, సేవ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దుర్గ మాతకు ఘనంగా పూజలు. . .

**పూజలలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు**



తాండూరు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)

తాండూరు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం నిత్యం శ్రీ దుర్గా దేవి శరణం లో నవరాత్రులు అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహిస్తారు భక్తులు అమ్మవారికి పూజకు నవరాత్రులు పూజలలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు కోరారు,

## కోల్ ఇండియా యాజమాన్యం దుర్గా పూజకు ముందు బొగ్గు కార్మికులకు 1 లక్ష అడ్వాన్స్ ను చెల్లించాలి

**సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకుల డిమాండ్**



మంచిర్యాల ,23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

జాతీయ సంఘాలైన సీఐటీయూ , ఏఐటీయూసీ సంఘాలు లక్ష రూపాయల ముందస్తు బోనస్ ను బొగ్గు కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని మంగళవారం నుంచి ప్రారంభించాయి. నాయకులు నిరసనలను కొనసాగుతున్నారు . సీఐటీయూ, ఏఐటీయూసీ సభ్యులు ప్రాజెక్టులలోని కార్మికుల వద్దకు చేరుకుని, కోల్ ఇండియా నిర్వహణ వైఫల్యాలను తెలియజేస్తున్నారు. ఏఐటియూసి సేనియర్ నాయకుడు రామేంద్ర కుమార్, సిఐటూయూ సీనియర్ నాయకుడు డి.డి. రామానందన్ లు ఈ పిఎల్ఆర్ లక్ష రూపాయల ముందస్తు బోనస్ విషయం మీద సోమవారం రాత్రి తమ సమ్మెను ప్రకటించడం ఇక్కడ గమనించదగ్గ విషయం. దీని తరువాత మంగళవారం ఉదయం కోల్ ఇండియా లో ప్రదర్శన ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు కోల్ ఇండియా యాజమాన్యం అప్పీల్ దాఖలు చేసిందని, ఇద్దరు నాయకులు తెలిపారు . ఐఎన్టియూసి స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశానికి హాజరుకాకుండా నిరోధించడానికి ఈ ఒత్తిడి రూపొందించబడింది. కోల్ ఇండియా యూనియన్ కేసులో పార్టీగా ఉండాల్సిన అవసరం లేదని, హైకోర్టు ఆదేశానికి అనుగుణంగా ఐఎన్టియూసి ని సమావేశంలో చేర్చాల్సి ఉందని, తలెత్తిన పరిస్థితి ప్రస్తుతానికి సమావేశాన్ని నిలిపివేస్తున్నట్లు కనిపిస్తోందని ఇద్దరు నాయకులు అన్నారు . ఈ పరిస్థితిలో, దసరా పండుగ సందర్భంగా దుర్గా పూజకు ముందు కోల్ ఇండియా యాజమాన్యం కార్మికులకు ఒక్కొక్కరికి 1 లక్ష అడ్వాన్స్ చెల్లించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు .

## పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నస్పూర్ సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల విద్యాధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్లతో ప్రధానమంత్రి పోషణ్ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలోని 747 పాఠశాలలో చదువుతున్న 34 వేల 818 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు రోజు విడిచి రోజు కోడిగుడ్డు అందించడం జరుగుతుందని తెలిపారు. 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం చెల్లింపులు జూలై – 2025 వరకు జరిగాయని, మిగతా పెండింగ్ లో ఉన్న బిల్లులు త్వరలోనే చెల్లించడం జరుగుతుందని, పథకానికి సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 78 శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం కింద లబ్ధి పొందుతున్నారని, 100 శాతం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 11 శాతం శాతం పాఠశాలలలో మాత్రమే కిచెన్ గార్డెన్స్ అందుబాటులో ఉన్నాయని, పాఠశాలలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో కిచెన్ గార్డెన్స్ (స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్) ఏర్పాటు చేసేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకం సంబంధిత రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారాన్ని వేడి వేడిగా విద్యార్థులకు అందించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తమ పరిధిలోని పాఠశాలను సందర్శిస్తూ మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వంటశాల, ప్రహరీ గోడల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు తరచుగా వైద్య పరీక్షలు చేయాలని, ఎత్తు, బరువు, కొలతలు సేకరించి స్టూడెంట్ హెల్త్ కార్డు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వంట మనుషులు, సహాయకులు వంట చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వంట చేయడానికి నాణ్యమైన సామాగ్రి, తాజా కూరగాయలను వినియోగించాలని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యత, పోషక ప్రమాణాలను పరీక్షించాలని తెలిపారు. జిల్లాలో భవిత సెంటర్లు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, బెల్లంపల్లి అకాడమీ బ్లాక్ సంబంధించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థినుల సంఖ్య పెంపొందించాలని, కావలసిన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. కె.జి.బి.వి.లు, ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, విద్యార్థులు తెలుగు ఖచ్చితంగా నేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొత్తగా నియమించబడిన ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

## వచ్చిన బస్తాలు 260కానీ తరలివచ్చిన రైతులు మాత్రం 1500 మంది

**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు**

**సరిపడే యూరియా దొరకక ఆందోళన చెందుతున్న రైతులు పోలీస్ పహారా మధ్య యూరియా పంపిణీ**





తాండూర్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)

నెలలు గడుస్తున్నా యూరియా బస్తా కోసం అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు. తాండూర్ మండలవ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగింది. దీంతో పలు గ్రామాల్లో మంగళవారం ఎరువుల దుకాణాలు, సొసైటీల వద్ద బారులు తీరారు.పరిమితంగానే యూరియా ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాండూరు మండల కేంద్రంలోని కిష్టంపేట రైతువేదిక వద్ద ఉదయం నుంచి రైతులు పెద్ద ఎత్తున చేరుకున్నారు.యూరియా రావడంతో సమాచారం అందుకున్న రైతులు భారీగా తరలివచ్చి క్యూలైన్లో నిలబడ్డారు. సొసైటీకి వచ్చిన యూరియా బస్తాలు 260 మాత్రమే.. కానీ దాదాపు 1500 మందిపైనే రైతులు రైతు వేదిక వద్దకు రావడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో పోలీసులు సైతం అక్కడికి చేరుకున్నారు. ఎట్లాంటి గొడవలు జరగకుండా అందరినీ క్యూ లైన్లో నిలబెట్టి యూరియా సక్రమంగా అందేలా చర్యలు తీసుకున్నారు.రైతులతోపాటు నూతనంగా క్యూ కట్టి లైన్లో ఉన్న రైతులకు వచ్చే లోడ్ కోసం ఈ రోజు మధ్యాహ్నం నుంచి టోకెన్లు ఇవ్వడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. రెండు రోజుల్లో మళ్లీ యూరియా వస్తుందని తాండూర్ సీఐ దేవయ్య రైతులకు నచ్చచెప్పారు. సీఐ దేవయ్య వ్యవసాయ శాఖ జిల్లా ఇన్చార్జి ఏడీ సురేఖతో ఫోన్లో మాట్లాడారు.రైతులు గ్రామాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి మండల కేంద్రానికి తరలివచ్చి ఒకేచోట గుమిగూడి ఇబ్బందులు పడకుండా చూడాలని కోరడంతో స్పందించిన ఏడీ సురేఖ ఇక నుంచి మండలానికి వచ్చే యూరియా లోడ్లను గ్రామాల వారిగా రైతులకు టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఏడీ హామీ ఇచ్చారని సీఐ తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

జైపూర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)




జైపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ వనజా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూలతో తమ బతుకమ్మలను అందంగా అలంకరించారు. రంగు రంగుల పూలతో నిండిన ప్రాంగణంలో సంప్రదాయ బతుకమ్మ పాటలు, నృత్యాలతో ఉత్సవ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా తహసీల్దార్ వనజా రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక. ప్రకృతిని ఆరాధించే అద్భుతమైన సంప్రదాయం ఈ బతుకమ్మలో ప్రతిబింబిస్తుంది. పువ్వులను పూజించడం ద్వారా మనం ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. బతుకమ్మ పండుగ సమాజంలో ఐక్యత, ఆనందాన్ని పెంపొందించే వేడుక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి రావు, ఐకేపీ మహిళా సంఘ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. మహిళలు వలయంగా చేరి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ సంప్రదాయ గీతాలను ఆలపించారు.అనంతరం మహిళలకు బహుమతులు పంపిణీ చేయగా, పిల్లలకు మిఠాయిలు పంచారు. స్థానిక ప్రజలు ఈ వేడుకలో భాగస్వామ్యమై ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

## వివిధ వైద్య పద్ధతులకు ఆద్యం "ఆయుర్వేద వైద్యం"



నస్పూర్,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి

ప్రపంచంలోని వివిధ వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం ఆద్యం పోసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆర్.ఎం.ఓ. భీష్మ, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం పునాది లాంటిదని అన్నారు. నాచురోపతి, యునాని, యోగ ఇతర అనేక పద్ధతులను వినియోగించి అనేక రకాల వ్యాధులను తగ్గించడం జరుగుతుందని తెలిపారు. ఆయుర్వేద పద్ధతుల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించవచ్చని, ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా దైనందిన జీవితంలో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. జిల్లాలో ఆయుష్ వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, మధుమేహం, రక్త పోటు, వివిధ రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాషా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ట్రాలీ ఓనర్స్ ,డ్రైవర్స్



తాండూర్ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)

తాండూర్ మండలం ట్రాలీ ఆటో ఓనర్స్%డ%డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులూ పాషా తంగళ్ళపల్లి సోమవారం అనారోగ్యంతో అకాల మరణానికి చింతిస్తూ ఆటో డ్రైవర్లు మంగళవారం రోజున మండల కేంద్రంలోని ఐబి బుధవారం సంత వద్ద అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో ట్రాలీ ఓనర్స్ పెద్దబోయిన చిలుకయ్య. రాజన్న. పెద్ద పోయిన పప్పి,నర్సయ్య ,శ్రీను,మహేష్ , రాజన్న, షేక్ పాశు తదితరులు పాల్గొన్నారు .

## ఆకలి తీర్చడం ఆనందాన్ని ఇస్తుంది

**కమాన్ పూర్ :** ఆకలి తీర్చడం ఆనందాన్ని ఇస్తుందని సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మాలతి అన్నారు.లయన్ డా.శరణ్య యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంపెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అల్పాహార వితరణ చేశారు.లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో నిర్వహిస్తున్న "మీల్స్ ఆన్ వీల్స్" ద్వారా 729రోజులుగా నిత్య అల్పాహార పంపిణిలో భాగంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అడ్మినిస్ట్రేటర్ ,ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా డా.శరణ్య మారుతి యాదవ్ మరియు మాజీ జడ్పీటీసీ క్లబ్ డైరెక్టర్ గంటవెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ఆసుప త్రిలో ఉచిత అల్పాహార వితరణ చేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లపుడు పేదల కోసం పనిచేస్తుంది అని తెలిపారు.పుట్టిన రోజు వేడుకలకు హంగు హర్భటాలతో ఎదుటివారికి కళ్లలో ఆనందం కలిగించడం కన్నా, అందులో నుండి చిన్నపాటి ఖర్చుతో ఆకలితో ఉన్నవారికి ఆహారం పెట్టి వారి కళ్లలో ఆనందం చూడాలనుకోవడం చాలా గొప్ప విషయం. ఉదయాన్నే రోగులు, బంధువులు ఆకలితో ఎదురుచూస్తున్న వారికి అల్పాహారం అందించడం ద్వారా మనసుకు సంతృప్తినిచ్చిందనీ తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని మేము చెప్పగానే విజయవంతం చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.మీరు కూడా మీ పుట్టిన రోజు , పెళ్ళి రోజు మరియు ప్రత్యేకమైన రోజులలో మీ వంతుగా ఒక రోజు పేదవారికి ఆకలి చేయడానికి ముందుకు రావాలని కోరారు

# సింగరేణి గ్రాస్ లాభాలపై బోనస్‌ను ప్రకటించాలి

**కాంగ్రెస్ కార్మికులకు మంచి చేయకపోగా, రౌడీయిజం చేస్తున్నదది**

**జాగృతి భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది సింగరేణి కార్మికులు నిర్ణయించాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,హెచ్ఎంఎస్ గౌరవ అదుక్షురాలు కల్వకుంట్ల కవిత**





మంచిర్యాల ,23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

.సింగరేణి గ్రాస్ లాభాలపై బోనస్ ప్రకటించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల కారణంగా ఒక్కో కార్మికుడికి లక్ష నష్టం వాటిల్లిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు . సింగరేణి కార్మికులు, మహిళలతో కలిసి బతుకమ్మను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్చారు . లో బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు .మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో మంగళవారం బతుకమ్మ సంబురాలలో భాగంగా సింగరేణి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మను పేర్చారు .ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కార్మికులను కాపాడుకుంటే సింగరేణి సంస్థకు భవిష్యత్తు ఉంటుందని ,సింగరేణి విషయంలో రాజకీయం జోక్యం ఉండొద్దని కార్మికులు కోరుతున్నారని తెలిపారు .సింగరేణి బెల్ట్ మొత్తం కాంగ్రెస్ నాయకులే గెలిచారని, కార్మికులకు మంచి చేయకపోగా, రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు .తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఇలాగే చేస్తే కాంగ్రెస్ మళ్లీ గెలవదని, సరైన సమయంలో కాంగ్రెస్ కు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు .జాగృతి భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది సింగరేణి కార్మికులు నిర్ణయించాలని,నా ఒక్కరి కోసం ఏ నిర్ణయం తీసుకోనని, అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని కవిత స్పష్టం చేశారు . సింగరేణిని నష్టాల బాట పట్టించి దివాళా తీయించే కుట్ర జరుగుతున్నదని, సంస్థకు ప్రభుత్వం బకాయి పెట్టిన 42 వేల కోట్లను వెంటనే చెల్లించాలన్నారు . సింగరేణి విషయంలో ప్రభుత్వ వైఖరి పై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు .సింగరేణి అంటే నాకెంత ప్రాణమో మీకు తెలుసని, తెలంగాణ రాకముందు నుంచి సింగరేణి కార్మికుల కోసం తాను పోరాడుతున్నానన్నారు. మనకు కరువులో అన్నం పెట్టింది సింగరేణి అని, ఆంధ్ర పాలనలో మనకు ఉద్యోగాలంటే సింగరేణి ద్వారా వచ్చినవే అని, తెలంగాణ వచ్చాక డిపెండెంట్ ఉద్యోగాలను మళ్లీ సాధించుకున్నామన్నారు .సింగరేణి సంస్థకు ఈ ప్రభుత్వం 42 వేల కోట్ల బకాయిలు పెట్టిందని, సింగరేణిలో కొత్త గనులను తెరవాల్సి ఉన్నప్పటికీ వాటి గురించి పట్టించుకోవటం లేదని, కానీ కర్ణాటక లో ఒక గని, మరోచోట రాగి గనిని తీసుకున్నారని, వాటిని తవ్వేందుకు డబ్బులు లేవంటూ ఎల్ఐసీని 3 వేల కోట్ల వరకు అప్పు అడుగుతున్నారని తెలిపారు .అంటే పద్ధతి ప్రకారం సంస్థను దివాళా తీయించే కుట్ర చేస్తున్నారని, సింగరేణి కి ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి తగ్గించుకోవాలని అప్పుడు అన్ని పనులు చేసే అవకాశం ఉంటుందన్నారు .కార్మికులకు లాభాల్లో వాటా అంటూ సీఎం బిచ్చం వేశారా? అని ప్రశించారు .లాభాల్లో అభివృద్ధి పనుల వాటా తీసేసి మిగిలిన దానిలో వాటా ఇవ్వటమేమిటని అన్నారు .మొత్తం గ్రాస్ లాభాల మీద కార్మికులకు బోనస్ ఇవ్వాలని, ముఖ్యమంత్రి చర్య కారణంగా ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయల నష్టం జరుగుతోందన్నారు .సింగరేణిలో చాలా కొత్త గనులను తెరవాల్సి ఉందని, కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏటా 5 గనులు తెరవాలని నిర్ణయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి ఉన్న గనులను తెరవాల్సి ఉందని, ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహమ్మద్ , శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి ,దుర్గం శ్రీనివాస్ ,వెంకటేష్ ,హెచ్ఎంఎస్ నాయకులు,సింగరేణి జాగృతి నాయకులు పాల్గొన్నారు .

# కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం దగా చేశాయి

**సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్సికేఎస్) ,సిఐటియు అధ్యక్షులు దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి మధు**

మంచిర్యాల ,23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ





లాభాల వాటా విషయం లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం , సింగరేణి యాజమాన్యం దగా చేశాయని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్సికేఎస్) ,సిఐటియు అధ్యక్షులు దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి మధు లు ఆరోపించారు .కేవలం 500 పెంచి, చేతులు దులుపుకున్నారని, వేతనాలు పెంపు, ఇతర సమస్యల ప్రస్థావన లేదన్నారు .ఈనెల 12న ఇచ్చిన హామీని ఉప ముఖ్యమంత్రి మరిచారని , ఎంఎల్ ఎం లు కూడా నోరు మెదపడం లేదని, అభివృద్ధి నిధుల కోసం 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తాకట్టు పెట్టారని అన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో ప్రకటించిన లాభాల వాటాలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందన్నారు . కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల ప్రస్తావన చేయలేదని, ముఖ్యమంత్రి ప్రకటన కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎదురైందన్నారు . బోనస్ చట్టం ప్రకారం చూసిన లాభాల్లో ఉన్న కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలని అలా చెల్లించినా కూడా ప్రతి కాంట్రాక్ట్ వర్కర్ కి 20 వేల రూపాయలు లాభాల వాటా వస్తుందని, గతంలో అనేకమార్లు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై బాధలపై సానుభూతి పలుకులు పలికిన ఇందన శాఖ మంత్రి బట్టి విక్రమార్క గానీ, జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చి, గెలిచిన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు గాని ముఖ్యమంత్రి పక్కనే కూర్చొని, ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఉండిపోయారన్నారు . కాంట్రాక్టు కార్మికులలో ఏమి చేసిన మేమే చేయాలంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తలకాయలు ఊపుకుంటూ వచ్చారని, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, ఇది 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు .సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమతో రక్తంతో 6395 కోట్ల లాభాలను అర్జించిన సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వానికి ఆ కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించడానికి చేతులు రాకపోవడం దుర్మార్గం అని, కాంట్రాక్ట్ కార్మికులు లేకుండా ఒక్క రూపాయి కూడా లాభాలను సాధించలేని సింగరేణి యాజమాన్యం ఆ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో సరైన వాటా ఇవ్వకుండా, వేతనాలు పెంచకుండా, కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదన్నారు . నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 20 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుంచి కూడా సముచిత స్థాయిలో ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తి అలుముకొంటుందన్నారు . ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వేతనాలు పెంచుతామని,లాభాల వాటా పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు కూడా తీసుకోలేదన్నారు . గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులతో పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలకు మరి ఈ సంవత్సరం ఏమి చేయాలని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,కోల్ బెల్ట్ ఎంఎల్ఎ లు స్పందించి, లాభాల వాటాను పునః సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులకు సముచితమైన లాభాల వాటాను ఇప్పించాలని, జి.ఒకి అదనంగా వేతనాలను పెంచాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు . లేనియెడల గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంఎల్ ఎ లకు పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి , ఎమ్మెల్యేలకు పడుతుందన్నారు .

## వేడెక్కుతున్న బొగ్గు కార్మికులకు బోనస్‌లను నిర్ణయించే “స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం” వాయిదా అంశం

మంచిర్యాల ,23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



బొగ్గు కార్మికులకు బోనస్‌లను నిర్ణయించే “ స్టాండర్డైజేషన్ కమిటీ” సమావేశం వాయిదా వేయడం అంశం వేడెక్కుతోంది. కోల్ ఇండియా పరిధిలో దసరా నాటికి 1.25 లక్షల ముందస్తు బోనస్ చెల్లించకపోతే బొగ్గు ఉత్పత్తిని నిలిపివేస్తామని ఎచ్ఎంఎస్ బెదిరించింది. మంగళవారం నాడు హింద్ మజ్దూర్ సభ (ఎచ్ఎంఎస్ ) జనరల్ సెక్రటరీ హర్భజన్ సింగ్ సిద్ధు కూడా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈ వీడియోలో సిద్ధుతో పాటు శివకుమార్ యాదవ్ , శివకాంత్ పాండే లు ఉన్నారు. ప్రామాణీకరణ కమిటీ సమావేశం వాయిదా పడటానికి కోల్ ఇండియా యాజమాన్యాన్ని హర్భజన్ సింగ్ సిద్ధు నేరుగా నిందించా రు. బొగ్గు అధికారులకు జీతాలు చెల్లించామని, కానీ కార్మికుల విషయానికి వస్తే, యాజమాన్యం కోర్టును సాకుగా ఉపయోగిస్తోందని ఆయన ఆరోపించారు. బోనస్ పంపిణీని హైకోర్టు ఆపలేదన్నారు .రెగ్యులర్ బొగ్గు కార్మికులకు 1.25 లక్షల బోనస్ చెల్లించాలని ఎచ్ ఎంఎస్ నాయకుడు అన్నారు .. దసరాకు ముందు ఈ మొత్తాన్ని చెల్లించకపోతే, కోల్ ఇండియాలో బొగ్గు గనుల్లో పనులు నిలిపివేస్తామని హెచ్చరించా రు. బోనస్ కోసం పోరాడటానికి ఇతర యూనియన్లతో పోరాట కమిటీని ఏర్పాటు చేయాలని కూడా ఎచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ హర్భజన్ సింగ్ సిద్ధు పిలుపు నిచ్చారు.ఇదిలా ఉండగా బొగ్గు గని కార్మికులకు 2025 సంవత్సరానికి సంబదించిన పెర్ఫార్మన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ ) బోనస్ (సింగరేణిలో దీపావళి బోనస్ అంటారు ) ను నిర్ణయించడానికి నిన్న ఢిల్లీలో కోల్ ఇండియాలో కమిటీ సమావేశము రద్దు కాగా నేడు కూడా స్టాండర్డ్ జేషన్ కమిటీ సమావేశము జరగలేదని తెలుస్తోంది .

## గ్రామాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి.



జన్నారం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి)

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన్నారం మండలంలోని గ్రామాల్లో చాలావరకు విద్యుత్ దీపాలు చెడిపోయాయని, ఆయా గ్రామాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు.మంగళవారం మండల ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ కు సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.మాజీ సర్పంచులు పాల్గొన్నారు..

## ఆర్థిక సంవత్సరంలో వచ్చిన సింగరేణి లాభాల్లో అవకతవకలు జరిగాయి

**టిబిజికేఎస్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**

**శ్రీరాంపూర్ ఏరియా గనులు, డిపార్ట్మెంట్ ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన**



మంచిర్యాల ,23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ



ఆర్థిక సంవత్సరంలో వచ్చిన సింగరేణి లాభాల్లో అవకతవకలు జరిగాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( టిబిజికేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఆరోపించారు .శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పి-3 గని మీద మంగళవారం గేట్ మీటింగ్ ను నిర్వహించి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు . ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా సెక్రటరీలు సాదుల భాస్కర్, ఉత్తేజి రెడ్డి, ఫిట్ సెక్రెటరీ గడ్డం వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీ టి.నరేష్, వెంకటరమణారెడ్డి, వినయ్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు . 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలలో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు . ఈ మోసాన్ని గుర్తించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేవలం కార్మిక వర్గానికి ఇచ్చింది 16.9 శాతం మాత్రమే అని ఆడిట్ షీట్లు బయటపెట్టాలని డిమాండ్ చేశారు .4034 కోట్ల రూపాయలను కంపెనీ భవిష్యత్ తరాల కోసం పక్కకు పెడుతున్నామని చెప్పి 2360 కోట్ల రూపాయల మీద 34 శాతం అని 802.4 కోట్ల రూపాయలు మాత్రమే ప్రకటించి కార్మిక వర్గాన్ని కుట్రపూరితంగా మోసగించి నయవంచనకు గురి చేసిందన్నారు . ఈ లెక్కల ప్రకారం వాస్తవానికి ప్రభుత్వము యాజమాన్యం 12.6 శాతం మాత్రమే కార్మిక వర్గానికి ప్రకటించిందని, అంటే గత సంవత్సరం కంటే సుమారుగా నాలుగు శాతం తక్కువ లాభాలను కార్మిక వర్గానికి పంచుతూ అంకెల గారడితో లెక్కలను మారుస్తూ మోసపూరితంగా ప్రకటించిందన్నారు దీనికి వ్యతిరేకంగా ఈ ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాలు 6394 కోట్ల రూపాయల మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 34 శాతం వాటాను విడుదల చేయాలని దశల వారి ఆందోళనలో భాగంగా నేడు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశామన్నారు ఇక శ్రీరాంపూర్ ఓసి లో ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్ , ఏరియా సెక్రటరీ గడ్డం మైపాల్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ గడ్డం సుధాకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జంగా రమేష్, క్రాంతి, సంపత్, అనిరుద్, శ్రీనివాస్ లు ఆర్ కే -5 గనిలో కేంద్ర చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ పోగాకు రమేష్, ఏరియా జాయింట్ సెక్రెటరీలు గోవిందుల రమేష్,ఫిట్ సెక్రెటరీ దుర్గం రవికుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ పాపిరెడ్డి, చిప్ప రమేష్, జాడి శ్రీనివాస్, రాజేశం, బండారి శ్రీనివాస్, శ్రీకాంత్ లు ఆర్ కే -7 గనిలో కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, ఫిట్ కార్యదర్శి రాజు నాయక్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ పాదం శ్రీనివాస్, బిరుదు శ్రీనివాస్, రవికుమార్ లు పాల్గొన్నారు. ఇక ఆర్ కే న్యూ టెక్ గని లో కేంద్ర నాయకులు పెట్టం లక్ష్మణ్, ఎండి లాల, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జైపాల్ రెడ్డి, తలారి రవికుమార్ లు, ఎస్ఆర్పి-1 గని లో ఏరియా కార్యదర్శి వెంగళ కుమారస్వామి, పిట్ కార్యదర్శి కురుమ వికాస్, మేడం తిరుపతి, తిరుపతిరావు, సముద్రాల అన్వేష్, రవీందర్ రెడ్డి ,ఇందారం గని , ఓసి లలో కేంద్ర ఆర్గనైజ్ సెక్రెటరీ అన్వేష్ రెడ్డి, ఏరియా సెక్రెటరీ గొర్ల సంతోష్, ఫిట్ కార్యదర్శులు గడ్డం మల్లన్న, గోకర్ల గోపాల్, రామారావు, దేవేందర్ రెడ్డి , శ్రీరాంపూర్ సిహెచ్ పి నందు ఏరియా సెక్రటరీ బుస్సా రమేష్, ఫిట్ సెక్రెటరీ అందే రాజ్ కుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ లక్ష్మణ్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చే యాలి

గంజాయి వల్ల కలుగు అనర్ధా లపై ప్రజలకు అవగాహన క ల్పించాలి
గ్రామాలను సందర్శిస్తూ ప్రజ లతో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకోవాలి
రికార్డుల నిర్వహణ సక్రమంగా జరగాలి.. విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలి
రానున్న ఎన్నికలకు పూర్తి సం సిద్ధంగా ఉండాలి.. పోలీస్ స్టేషన్ లో 5 ఎస్ విధా నాన్ని, వర్టికల్స్ ను అమలు చేయాలి
నవరాత్రి ఉత్సవాలలో మండ పాలను సందర్శిస్తూ మహిళల పట్ల ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు
నార్నూర్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ.. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్








**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)**

జిల్లాను గంజాయి రహిత జిల్లా గా మార్చడానికి ప్రతి ఒక్క పో లీసు అహర్నిశలు కష్టపడాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ప్రజ లలో గంజాయి వల్ల కలుగు అ నర్థాలు, యువత, దేశ భవి ష్యత్తు డ్రగ్స్ మాదక ద్రవ్యాల వల్ల నష్టపోతాయని విషయా న్ని ప్రజలకు అవగాహనతో క ల్పించాలని సూచించారు. గం జాయి రహిత జిల్లాగా నిర్మిం చడానికి ప్రతి ఒక్కరి సహకా రం ఎంతగానో అవసరం ఉం టుందని తెలియజేశారు. ము ఖ్యంగా ప్రజలు గంజాయి కి దూరంగా ఉండాలని గంజాయి పండించిన, సేవించిన, వ్యా పారం చేసిన, వర్తకం చేసిన, వారిపై కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. మంగళవారం సాయంత్రం నార్నూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి ప లు సూచనలు చేశారు. రాను న్నది ఎన్నికల సమయం ప్రతి ఒక్కరూ పూర్తి సంసిద్ధమై ఉం డాలని, గ్రామస్థాయిలో విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు



చేయాలని, గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల ప ట్ల పూర్తి అవగాహన కలిగి ఉం డాలని, ఎలాంటి సమాచార మైన క్షణాల వ్యవధిలో చేరుకు నేలా సమాచార వ్యవస్థను ప టిష్టం చేసుకోవాలని సూచిం చారు. ప్రజలతో సత్సంబంధా లను మెరుగుపరుచుకోవాలని గ్రామాలను సందర్శిస్తూ యువ తకు చదువు పట్ల, భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఎలాంటి సమ స్యలు ఉన్న వాటిని పరిష్క రించే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌ రవంగా వ్యవహరిస్తూ వెంటనే సమస్య పరిష్కారం దిశగా సి బ్బందిని కేటాయించి తగు పరి ష్కారం చూపించాలని తెలియ జేశారు. పోలీస్ స్టేషన్ రికార్డు లను పరిశీలించి ఎప్పటికప్పు డు నవీకరిస్తూ ఎలాంటి పెండె న్సీ లేకుండా చూడాలని సూ చించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలలో మండపాల వద్ద ఎలాంటి ఇవ్ టీజింగ్ జరగకుం డా మహిళలకు అండగా ఉం డాలని ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని తెలియజేయా లన్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తూ పోలీస్ స్టేషన్ పరి ధిలో రోడ్డు ప్రమాదాలు జరగ కుండా పర్యవేక్షించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజ ల్ సింగ్ ఐపీఎస్, నార్నూర్ సీ ఐ పి ప్రభాకర్, ఎస్సై కె అఖిల్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## అధికారికంగా ఆదిలాబాద్‌లో ఘణంగా బతుకమ్మ సంబురాలు





**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా కలెక్టర్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. బతుకమ్మ సంబరాలను ప్రభు త్వం మరింత ప్రోత్సహించడం వల్ల మహిళలు పెద్ద ఎత్తున ఉ త్సాహంగా పాల్గొంటున్నారు. ఇందులో భాగంగానే ఆదిలా బాద్ జిల్లా లో అత్యంత వైభ వంగా బతుకమ్మ సంబరాలు జరుగుతున్నాయి. రోజుకో ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఎస్సీ డె వలప్మెంట్ కార్యాలయం లో ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇం దులో

## ఏజీపీగా నియమకమైన సంతోష్‌కు ఘన సన్మానం.




**జన్నారం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి)**

మారుమూల గిరిజన తండా నుంచి లక్షెట్టిపేట కోర్టు ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్ గా నియమకమైన బానావత్ సంతోష్ ను మంగళవారం రోజున ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజికంగా, అణగారిన వర్గాలకు ప్రభుత్వ పక్షాన న్యాయ సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి బాదావత్ ప్రకాష్ నాయక్, బంజారా సేవా సంఘం జన్నారం మండల అధ్యక్షుడు అజ్మీర భీమ్లాల్ నాయక్ బంజారా సంఘం నాయకులు భూక్య సంతోష్ నాయక్, స్వామి నాయక్, యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రామ టెంకి శ్రీనివాస్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బాదావత శ్రీనివాస్ బంజారా సేవా సంఘం మండలాధ్యక్షుడు అజ్మీర భీమ్లాల్ నాయక్ పాల్గొన్నారు

## హనుమాన్ ఆలయం ముందు భోజనశాల ప్రారంభం .




**జన్నారం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి)**

మండలంలోని ఇందన్ పల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన భోజన శాలను మిక్కిలినేని రాజశేఖర్ మంగళవారం ప్రారంభించారు. ముందుగా ఆలయంలో హనుమాన్ భక్తులచే చాలీసా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.రూ3,77,007/– లతోనిర్మించిన భోజన శాలకు దాతలు మిక్కిలినేని పద్మజవల్లి–రాజశేఖర్ 1,50000/–, మిక్కిలినేని మౌనిక నాగబాల సత్యప్రసాద్ 51,001/– మిక్కిలినేని సాయి తేజస్వి భరణి కృష్ణ ప్రసాద్ 51,001/–,కూచాడి వెంకటేశ్వర్ రావు 50,001/–,వోజ్జల భాగ్యలక్ష్మి %–%కిశే లచ్చన్న, 50000/–,కోట ఉదయ శ్రీ వేణు రూ.25000/– చందాలతో ఈ భోజనశాలను ఏర్పాటు చేసినమని మిక్కిలినేని రాజశేఖర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో పూజారి హరి,భక్తులు కోమురవేల్లి అశోక్,సుధాకర్ రావు,గుండ సుధాకర్,లచ్చన్న, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## పిడుగుపాటుతో వెంకటేశ్వర స్వామి ఆలయ శిఖరం ధ్వంసం



**మామడ,సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)**

మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయంపై నిన్న పిడుగు పడడంతో ఈ ఘటనలో స్వామివారి ఆలయ శిఖరం,పైభాగం విగ్రహాలు, తీవ్రంగా దెబ్బతిన్నాయి ధ్వంసం అయింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఇలాంటి సంఘటనలు జరగడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రి వెంట పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రాందాస్,ఏలూరి రమేష్ రెడ్డి, రఘు,దేవుళ్ళ మధు, నవీన్ కుమార్,లింగారెడ్డి,దేవాదాయ చైర్మన్ కమిటీ సభ్యులు పలువురు ఉన్నారు.

## బేదోడలో శారద మాత వద్ద కుంకుమ అర్చన


**ఆదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి )**



బేల మండలం బేదోడ శారద మాత దగ్గర మహిళలు శారదా మాత ను దూప దీపా నైవేద్దాలతో పూజించి, ఉపవాస భక్తి శ్రద్దలతో తో బుధవారం శారదా మాత వద్ద మహిళలు అందరు వరుస క్రమం లో కూర్చొని పంతులు వేద మంత్రాల మధ్య కుంకుమ అర్చన చేసారు.

## నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**బోథ్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**



PROCEEDINGS OF THE STATE PROJECT DIRECTOR, SAMAGRA SHIKSHA, TELANGANA HYDERABAD.

Rc.No. 3613/TSS/GH/T11/2024-1 Date: 8.05. 2024

Sub: TSS, Hyderabad – Non-teaching staff qualifications details of 174 Girls Hostels attached to Model Schools - Certain Instructions Issued – Reg.

Ref: This office Proc.No.1266/SS/T11/2019, date. 26.07.2022

&&&

The attention of all the District Educational Officer's & Ex-Officio, Project Officer's in the state (except Hyderabad, BhadradriKothagudem, Jogulamba Gadwal &Medchal) is invited to the subject read above they are instructed to adhere the following qualifications while engaging the non-teaching staff (Caretaker cum warden, Chowkidar, ANM, Head Cook and Assistant Cooks) in Girls Hostel in all the future engagements

| Sl. No | Designation | Qualification | Reference |
|---|---|---|---|
| 1 | Care taker - cum-Warden | Degree + D.Ed or B.Ed | Pro.Rc.No.134/RMSA/TS/2014 dated: 07.08.2015 (copy enclosed) |
| 2 | ANM | Intermediate with ANM training certificate through district committee | Proc.Rc.No.1266/SS/T11/2019, dated. 26.07.2022 (copy enclosed) |
| 3 | Chowkidar | 10th class & preferably trained by a reputed security agency | Circular No.2458/TSSA/KGBV/T9/2017, DT. 06.06.2017 (copy enclosed) |
| 4 | Head Cook | 10th class and experience in cooking for large groups | |
| 5 | Assistant Cooks | 7th Class, Female. | |

State Project Director

To
The all the District Educational Officer's & Ex-Officio, Project Officer's in the state (except Hyderabad, BhadradriKothagudem, JogulambaGadwal&Medchal)

బోథ్ మండల కేంద్రంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న నాన్%–%టీచింగ్ పోస్టుల భర్తీ కోసం మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ అటెండర్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు, సంబంధించిన దరఖాస్తులను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈనెల 24 26వ తేదీలలో ఉదయ 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బోథ్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్, వాచ్మన్ పోస్టుకు ప్రత్యేక దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు

**ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**

**జందాపూర్ లో జరిగిన ఘటన పై నిందితురాలి పై కేసు**

**సోషల్ మీడియాలో విద్వేషా లు రెచ్చగొట్టేలా, దుష్ప్రచారం చేసేలా పోస్టులు చేసిన వారిపై, వాట్సాప్ గ్రూపు యజ మాను లపై చర్యలు తప్పవు, ప్రత్యేక బృందం ద్వారా నిఘాలి**


**నిందితురాలి పై శాఖా పరమైన చర్యలకు సిఫార్సు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)**




ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జందాపూర్ గ్రామం లో ప్రమాదవశాతూ వా హనం తో జరిగిన ఘటనపై నిందితురాలిపై రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయ డం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలి యజేశారు. ఈ సంఘటనపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారా లు వ్యాప్తి చేయకుండా ఉండా లని సూచించారు. సోషల్ మీ డియా లో మత విద్వేషాలు రె చ్చగొట్టేలా పోస్టులు పెట్టినా, వాట్సాప్ ద్వారా షేర్ చేసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, వాట్సప్ అడ్మిన్లు విషయాన్ని గమనిస్తూ ఉండాలని, ఎలాంటి విద్వేషా లు రెచ్చగొట్టేలా ప్రవర్తించే లా ఉండే వారి సందేశాలను వెంట నే తొలగించాలని సూచించా రు. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చర్యలు తీసుకుంటూ వారి మొబైల్ ఫోన్లను స్వాధీ నం చేసుకోవడం జరుగుతుం దని తెలిపారు. మహిళపై శా ఖా పరమైన చర్యలు తీసుకునే లా ఉన్నతాధికారులకు సిఫా ర్సు చేయడం జరిగిందని తెలి పారు. మహిళకు సంబంధించి న వీడియోలను ఎటువంటి వాట్సప్ గ్రూపులను ఫార్వర్డ్ చే యకుండా ఉండాలని, ఇతర మతాలను కించపరిచేలా ప్రవ ర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజ ల సంయమనం పాటించాలని ఎలాంటి పుకార్లను, వదంతు లను నమ్మకుండా ఉండాలని సూచించారు. ఫార్వర్డ్ మెసేజ్ లు ఆధారంగా జందాపూర్ కి వెళ్లి శాంతిభద్రతలకు విఘా తం కలిగించే ఉన్నటువంటి వా రిపై చర్యలు తప్పవని హెచ్చ రించారు.

# కొమురం భీం జిల్లాలో జోరుగా మెడికల్ మాఫియా





నాసిరకం మందుల విక్రయాలు

సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

చోద్యం చూస్తున్న అధికారులు

అనుమతులు లేకుండా హాస్పి టల్‌లోనే మెడికల్ షాపులు

డాక్టర్ స్క్రిప్ట్ లేకుండానే మం దుల విక్రయాలు

**ఆసిఫాబాద్/కొమురం భీం, జి ల్లా క్రైమ్ రిపోర్టర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

గిరిజనులు ఎక్కువగా నివసిం చే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విచ్చలవిడిగా మెడిక ల్ మాఫియా జోరుగా కొనసా గుతోంది. అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత ను ఆసరాగా చేసు కొని మెడికల్ మాఫీయా జిల్లా లో యమా రెచ్చి పోతుంది. వైయపారులు ధనార్జనే ధ్యే యంగా అమాయక గిరిజనుల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఒక వైపు నకి లీ, నాసిరకం మందులు అంట గడుతూనే మరోవైపు ఎలాంటి అనుమతులు లేని, నిషేదిత మందులను కూడా విచ్చల వి డిగా విక్రయిస్తున్నారు. ఎలాం టి అనుమతులు కుండానే హాస్పిటల్స్‌లో, గ్రామాల్లో మెడికల్ షాపులు నడుస్తున్నాయి. ని బంధనలు అతిక్రమించి, ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ మెడి కల్ మాఫీయా పై ఇప్పటి వర కు పట్టించుకున్న దాఖలాలు లేవు. గుర్తింపు ఉన్న డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందు లు విక్రయించడం ఇక్కడ పర పాటిగా మారింది. ఇప్పుటికే ఈ మెడికల్ మాఫీయా ఈ ప్రాంతంలో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాట మాడు తున్న ఘటనలు అనేకం వెలు గు చూస్తున్నాయి. జిల్లాలోని అనేక మెడికల్ షాపులు య జమానుల పేర్లతో కాకుండా, ఇతరులు బినామీల పేరుతో షాపులు నడుస్తున్నాయి. బి ఫార్మసీ చదివిన విద్యార్థులు లేకపోయినా, నియమావళిని ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా వ్యా పారం సాగిస్తున్నారు. ఈ విష యాలను చూసే మెడికల్ పర్యవేక్షణ ఉన్నతాధికారులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ లు, కనీసం వైద్య శాఖ అధికారులు మాత్రం చూ సీ చూడనట్లు వ్యవహరిస్తున్నా రని స్థానికులు ఆ రోపిస్తున్నారు.అక్రమంగా నడుస్తున్న ఈ మెడికల్ షాపులను వెంటనే మూసివేయాలని, వాటికి సహ కరిస్తున్న ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నారాయణపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్

## ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు మావోయిస్టు కేంద్ర కమిటీ స భ్యులు మృతి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

మావోయిస్టు కేంద్రకమిటీ నా యకులు నేలకొరుగుతున్నా రు. సాయుధ దళాలు చెల్లా చెదురవుతున్నాయి. దట్టమైన అడవుల్ని భద్రతాదళాలు జల్లె డ పడుతున్నాయి. వార్ వన్ సైడ్ అన్నట్లుంది మావోయిస్టు ల ఏరివేత. చూస్తుంటే డెడ్ లై న్ కంటే ముందే ఆపరేషన్ కం ప్లీట్ చేసేలా ఉంది కేంద్ర హోం శాఖ. ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ తుపా కులు గర్జించాయి. నారాయణ్ పూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌం టర్ లో మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు కేంద్రకమిటీ స భ్యులు హతమయ్యారు.కడారి సత్యనారాయణ రెడ్డి అలియా స్ కోసా, కట్టా రామచంద్రా రెడ్డి అలియాస్ వికల్ప్ ఎన్‌కౌంటర్ తో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబా ల కేశవరావు అలియాస్ బస వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత రె ట్టించిన ఉత్సాహంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తున్నా యి. పక్కా సమాచారంతో మా వోయిస్టులను రౌండప్ చేస్తు న్నాయి. మావోయిస్టుల ఏరి వే తపై సంచలన ట్వీట్ చేశారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అగ్ర నాయకులను ఏరి వే శామని. మిగతా వాళ్లని కూడా అంతం చేస్తామని ప్రకటించా రు. 2026 మార్చి 31. దేశాన్ని మావోయిస్టు రహితంగా మా ర్చేందుకు కేంద్ర హోంశాఖ పె ట్టుకున్న డెడ్‌లైన్ ఇది. కానీ ఈ లోపే ఆ పని పూర్తిచేస్తాం అన్న ట్లుంది భద్రతా బలగాల దూకు డు. ఆపరేషన్ కగార్‌తో పాటు ఇటీవల కర్రెగుట్టల్లో కూంబింగ్ తో మావోయిస్టులకు కోలుకోలే ని దెబ్బ తగిలింది. చర్చలకు సిద్ధమని మావోయిస్టులు అం టున్నా ..అందుకు సిద్ధంగా లే మని సంకేతాలిస్తోంది కేంద్రం. అన్ని వైపులనుంచి దిగ్బంధిం చి మావోయిస్టులను సమూ లంగా ఏరివేయాలన్న లక్ష్యం తో ఉంది.మావోయిస్టులతో చర్చించాలని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో పాటు, నక్సల్స్ సా నుభూతిపరులు డిమాండ్ చే స్తున్నారు. కానీ కేంద్రం దానికి సిద్ధంగా లేదని అమిత్‌షా ట్వీ ట్‌తో తేలిపోయింది. చర్చల ప్ర తిపాదనని కేంద్రం కనీసం ప ట్టించుకోవడం లేదంటున్నారు పౌరహక్కుల నేతలు. మావో యిస్టు కేంద్ర నాయకత్వంపై కేంద్ర బలగాలు గురిపెట్టాయి. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు సెంట్రల్ కమిటీ దాదాపు ఖాళీ అయింది. ఆపరేషన్ కగా ర్ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటిదాకా మావోయిస్టు కేంద్ర కమిటీలో 11 మంది కీలక నేత లు ప్రాణాలు కోల్పోయారు. దీంతో సెంట్రల్ కమిటీలో ఇప్పు డు మిగిలింది ఇక ఏడుగురే. అందుకే ఊపిరిపీల్చుకునే అవ కాశం ఇవ్వకుండా ముప్పేట దాడి చేస్తున్నాయి భద్రతా బల గాలు. తీవ్ర నిర్బంధ పరిస్థితులతో మావోయిస్టులు ఇటీవల బేషరతుగా కాల్పుల విరమణ కు అంగీకరించడం ఉద్యమ చ రిత్రలోనే కీలక పరిణామం. పా ర్టీ అధికార ప్రతినిధి అభయ్ రాసిన ఆ లేఖతో మావోయిస్టు లు ఆత్మరక్షణలో పడ్డట్లు అర్ధ మవుతోంది. అయితే లొంగు బాటు తప్ప మావోయిస్టులకు మరోమార్గం లేదంటున్న కేం ద్రం. ఈ ప్రకటనపై స్పందించ లేదు. ఏమాత్రం వెసులుబాటు ఇచ్చినా ఆపరేషన్ సైడ్‌ట్రాక్ పడుతుందనే ఆలోచనతో ఉం ది కేంద్రం. 2014 నుంచి దేశ వ్యాప్తంగా 1700మంది మావో యిస్టులు హతమయ్యారు. 345 మంది మావోయిస్టు నా యకులు ఎన్‌కౌంటర్లలో ప్రాణా లు కోల్పోయారు. కేంద్రం పెట్టు కున్న డెడ్‌లైన్ లోపు ఇంకెన్ని ఎన్‌కౌంటర్లు జరుగుతాయో, మరెన్ని ప్రాణాలు గాల్లో కలు స్తాయో అంచనాలకు అందడం లేదు. మావోయిస్ట్ అగ్రనేతల వరుస ఎన్‌కౌంటర్ల వెనక సంచ లన విషయాలు బయటికొస్తు న్నాయి. మావోయిస్ట్ పార్టీ వ రుసగా అగ్రనేతలను కోల్పోవ డానికి కోవర్ట్ ఆపరేషనే కార ణంగా తెలుస్తోంది. నాలుగు నెలలక్రితం మొదలైన కోవర్ట్ ఆపరేషన్‌లో మొదట హత మైంది నంబాల కేశవరావు. అ ప్పటి మావోయిస్ట్ సుప్రీం క మాండర్, మావోయిస్ట్ పార్టీ ప్ర ధాన కార్యదర్శి నంబాలను కో వర్ట్ ఆపరేషన్‌తోనే అంత మొందించాయి బలగాలు. నం బాల కేశవరావు వ్యూహం విఫ లమవడంతో ఈ కోవర్ట్ ఆపరే షన్ మొదలైంది. తన దగ్గర పనిచేసే ఐదుగురు మావోయిస్టులను ఛత్తీస్‌గఢ్ పోలీస్ డి ఆర్ జి లో చేర్పించారు నంబా ల కేశవరావు. అయితే, కొద్ది రో జులకే నంబాల దగ్గర పనిచేసే ఇద్దరు మావోయిస్టులు. పోలీసుల ముందు లొంగిపోవడంతో సీన్ రివర్సైంది. ఆ ఇద్దరు మా వోయిస్టులు ఇచ్చిన సమాచా రంతోనే నంబాల ప్లాన్‌ను కని పెట్టారు ఛత్తీస్‌గఢ్ పోలీసులు. పోలీసుల ముసుగులో ఉన్న ఐ దుగురు మావోయిస్టులను ట్రేస్ చేశారు డి ఆర్ జి అధికారులు. ఆ ఐదుగురు మావోయిస్ట్ పోలీసులు ఇచ్చిన సమాచా రంతోనే మొదట నంబాల ఎన్ కౌంటర్ జరిగింది. నంబాల కేశ వరావు కదిలికలను పక్కాగా కనిపెట్టి ఒకేరోజు 27మంది మా వోయిస్టులను ఎన్‌కౌంటర్ చే శారు పోలీసులు. ఆ ఐదుగురు మావోయిస్ట్ పోలీసులు ఇచ్చిన సమాచారంతోనే మిగతా అగ్ర నేతల వరుస ఎన్‌కౌంటర్లు జరి గాయి. నిన్న జరిగిన కడారి స త్యనారాయణరెడ్డి, కట్టా రామ చంద్రారెడ్డి ఎన్‌కౌంటర్ కూడా కోవర్ట్ ఆపరేషన్‌తోనే జరిగిం ది. వరుస ఎన్‌కౌంటర్లతో మా వోయిస్టు కేంద్ర కమిటీ దాదా పుగా ఖాళీ అయ్యింది.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల్ విద్యార్థి

**మంచిర్యాల ,23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల విద్యార్థి బి స్టీవెన్ ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ ఎన్ సుదీప్ మంగళవారం తెలిపారు. నిన్న (సోమవారం) జరిగిన హవెన్ అఫ్ హోప్ హై స్కూల్, పులిమడుగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్జిఎఫ్ యు–19 బాయ్స్ ఫుట్ బాల్ క్రీడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు జరిగాయని, తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల రాజీవ్ నగర్ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ చదువుతున్న విద్యార్థి స్టీవెన్ ప్రతిభ చూపాడన్నారు . 25 నుంచి 27 వరకు జనగామలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనబోతున్నాడని తెలిపారు . రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన స్టీవెన్ ను పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు .



## గోదావరి ఉధృతంగా పోటెత్తిన వరద



**సోన్, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి )**

సోన్ మండల కేంద్రంలోని గోదావరి ఉగ్రరూపంతో పుష్కర ఘాట్ మెట్లపై నుండి ప్రవహిస్తున్న గోదావరి, ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు వచ్చిన వరద నీరు దిగువకు వదలడంతో పలు మండలాల పరిధిలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. సోమవారం ఎస్సారెస్పీ 40 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో వరద ప్రవాహం మరింత పెరగడంతో ప్రజలు రైతులు గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు పశువుల కాపర్లు నది వైపు వెళ్ళకూడదని అధికారులు హెచ్చరించారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

**ఖానాపూర్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి )**



ఖానాపూర్ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కత్తెరపాక శ్రీనివాస్ అనే మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందినట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు గత నాలుగు రోజులుగా కనిపించకపోవడంతో వీధి ప్రజలు కుటుంబ సభ్యులు గాలించడంతో పంట పొలంలో దుర్గంధం వాసన రావడంతో శవాన్ని కనుగొన్నారని వారి కుటుంబ సభ్యుల సమాచారం అందించి శవం శ్రీనివాస్ దనే గుర్తించి పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు

## బీర్ నందిలో ఉరివేసుకొని విద్యార్థి మృతి

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి )**



ఖానాపూర్ మండలంలోని బీర్ నంది గ్రామానికి చెందిన కొండవీని శ్రవణ్ అనే విద్యార్థి మంగళవారం తన సొంత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు తరచూ విద్యార్థికి ఓపిక లేకుండా కోప్పడేవాడని గతంలో ఇంటర్ డిఫెన్స్ కరీంనగర్ కాలేజీలో ఆత్మహత్య చేసుకున్న ప్రయత్నం చేశాడని అక్కడినుండి నిర్మల్ లోని వశిష్ట కాలేజీలో చేర్పించారని ఎస్సై తెలిపారు తండ్రి రాజేందర్ సోమవారం మధ్యాహ్నం యూరియా బస్తా తీసుకొని పొలంలో చల్లాలని తెలుపగా కోపంలో నేనెందుకు చల్లాలంటూ వెళ్లిపోయాడని వాళ్ల పేరెంట్స్ చైన్ లోకి పని నిమిత్తం వెళ్లగా అదే కోపంలో విద్యార్థి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని అతని తమ్ముడు సాత్విక్ గమనించి తలుపులు కొట్టిన తెరవకపోవడంతో చుట్టుపక్కల వారిని పిలిచి కిందికి దించి చూడగా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు గ్రామస్తులు తెలిపారు అన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు

## మామడ మండల కేంద్రంలో నూతన గౌడ సంఘం ఏక గ్రీవం ఎన్నిక

**మామడ, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)**




మామడ మండల కేంద్రంలో నూతనంగా గౌడ జనుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో డి రాజేశ్వర్ అధ్యక్షుడిగా, హనుమా గౌడ్ అధ్యక్షుడిగా, చంద్రశేఖర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా, నాగుల నర్సాగౌడ్ కార్యదర్శిగా, గంగాధర్ గౌడ్ క్యాషియర్ గా, శ్రీధర్ గౌడ్ రామా గౌడ్ సలహాదారులుగా ఎన్నికయ్యారు. ఈ సంఘం మామడ మండల కేంద్రంలో కార్యకలాపాలు నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో పలువురు గౌడజనుల సభ్యులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో ఘనంగా దుర్గ నవరాత్రులు

### శోభాయ మానంగా మండపాలు దుర్గా దీక్షలు

**ఖానాపూర్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి )**



ప్రతి ఏట జరిగే దుర్గ నవరాత్రుల సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గం లో ఘనంగా దుర్గా నవరాత్రులు నిర్వహించేందుకు దుర్గామాత దీక్షలు తీసుకొని ప్రత్యేకంగా శోభాయ మానమైన మండపాలను నిర్మించి అందులో దుర్గ ప్రతిమలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు నిర్వహిస్తున్నారు సోమవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో మహిళల మంగళహారతులతో దుర్గా దీక్ష పరులు భక్తులు నృత్యాలు చేస్తూ ఆయా ఆలయాలనుండి ప్రముఖ కూడల్లా నుండి ఊరేగింపుగా తీసుకొచ్చి నిలుపుకున్నారు 9 రోజుల పాటు ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించి అమ్మవారిని అలంకరించి తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తున్నారు గ్రామాల్లో శాంతి తొ పాటు అష్ట ఐశ్వర్యాలు సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం ప్రతిష్టించి తొమ్మిది రోజుల అనంతరం మహర్నవమి మానాయి రోజు గోదావరిలో నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆయా మండపాల నిర్వాహకులు తెలిపారు ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ పద్మావతినగర్ విద్యానగర్ ఇంద్రనగర్ తదితర వార్డులతోపాటు ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లిల మండల కేంద్రాలతో పాటు గ్రామ గ్రామాన దుర్గ అమ్మవారి మండపాలు ఏర్పాటయ్యాయి

## కాసిపేట 2 గనిపై నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన



**కాసిపేట సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

వాస్తవ లాభాలపై వాటా ఇవ్వకుండా సింగరేణి కార్మికులకు జరిగిన మోసంపై మంగళవారం కాసిపేట 2 గని పై టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం తెలిపారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు కారుకూరి తిరుపతి, సారంగపాణీలు మాట్లాడుతూ 2024, 25 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలు రూ 63 94 కోట్లకు గాను రూ 23 60 కోట్లు మాత్రమే ప్రకటించి రూ 4,000 కోట్లు పక్కన పెట్టడం సింగరేణి కార్మిక వర్గాని  మోసం చేసినట్లే అని అన్నారు.5 లక్షల లాభాల వాట రావలసిన కార్మికుని కి రూ 1,95,000కి పరిమితం చేయడం వారి శ్రమ ను దోచుకోవడమే అని అన్నారు. సింగరేణి అభివృద్ధికి పక్కన పెట్టిన డబ్బులు తెలియదు గాని ఈ సంవత్సరం లాభాల్లో చెల్లిస్తున్నామని చెప్పి రూ 63 94 కోట్లలో రూ 23 60 కోట్లకే లాభాల వాటా చెల్లింపును పరిమితం చేయడం అంటే వాస్తవ లాభాలలో 12.8% మాత్రమే కార్మిక వర్గానికి చెందిందని అన్నారు. దీనిపై పోరాడాల్సిన గుర్తింపు ప్రాథమిక సంఘాలు స్పందించకపోవడం శోచనీయమని గత ఏడాది కూడా తెలంగాణ బొగ్గుబని కార్మిక సంఘం మాత్రమే లాభాల వాటా కోత పై నిరసన ప్రకటించడం జరిగిందని . ఇప్పటికైనా సింగరేణి కార్మిక సంఘాలు కార్మిక వర్గానికి జరుగుతున్న నష్టం పై కలిసికట్టుగా పోరాడాలని అన్నారు

## మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానించిన మైనారిటీ నాయకులు..




**మందమర్రి , సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**

మందమర్రి పట్టణంలోని బి వన్ కార్యాలయంలో మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసినా ముస్లిం మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముస్లిం నూర్ భాషా, ఫకీర్ కులస్తుల సంక్షేమానికి పెద్దపీట వేసిన నేపథ్యంలో మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
అసమానతలతో బతుకుతున్న పేద ముస్లిం ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకంతో ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సలాం సలావుద్దీన్, షరీఫ్, సుకూర్, జమీల్, ఇసాక్, చోటుమియా తదితరులు పాల్గొన్నారు..

## వెలగని దీపాలు!చీకట్లో రహదారిపై ప్రయాణమెల!





**మంచిర్యాల రూరల్ సెప్టెంబర్23(ప్రజా జ్యోతి)**

మంచిర్యాల లో కార్పొరేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం లో కొన్ని దీపాలు వెలగడం లేదు.ముఖ్యంగా లక్ష్మీ టాకీస్ నుండి మొదలుకొని బెల్లంపల్లి చౌరస్తా రహదారిపై ఏర్పాటు చేసిన లైట్లలో కొన్ని వెలగడం లేదు. అంతేకాకుండా పాత మంచిర్యాల బ్రిడ్జిపై లైట్లు వెలగకపోవడంతో వాహనదారులు చీకట్లో ప్రయాణిస్తూ వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాహనాలు రహదారిపై నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది.బైపాస్ రోడ్డు నుండి మొదలుకొని లక్ష్మీ టాకీస్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ లో దీపాలు వెలగక చీకట్లో ప్రయాణాలు సాగించాల్సి వస్తుంది.మంచిర్యాల పురపాలక సంఘం నుండి కార్పొరేషన్ గా ఏర్పడిన నాటి నుండి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది.పాలకవ ర్గం లేక సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులు కరువయ్యారు.కార్పొరేషన్ జనరల్ ఫండ్ నిధుల  నుండి కార్పొరేషన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి అధికారులు మొగ్గు చూపడం లేదు. కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణ జరిగే వరకు పాలకవర్గ స్థానంలో ఇన్చార్జిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు.కార్పొరేషన్ సమస్యలపై కలెక్టర్ అడపాదడపా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అధికారులకు సూచనలు చేస్తున్న ప్రయోజనం మాత్రం శూన్యం.కార్పొరేషన్ సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన

### రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన నడుస్తోందని మల్లేశ్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో క్యామ మల్లేశ్ మీడియాతో మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలు పరిపాలన చేస్తేనే ప్రభుత్వం ఉంటుంది. రాష్ట్రంలో స్థానికసంస్థల గడువు ముగిసినా ఎన్నికలు పెట్టలేదు. ఆడబిడ్డ సీతక్క పంచాయతీ రాజ్ శాఖామంత్రిగా ఉన్నారు. 20 నెలలు నుంచి ఎన్నికలు పెట్టలేని అసమర్థ స్థితిలో సీతక్క ఉన్నారు. మంత్రి పదవికి సీతక్క రాజీనామా చేయాలి అని మల్లేశ్ డిమాండ్ చేశారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవీకాలం ముగిసింది. ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి సామంతరాజులను నియమిస్తారా. ప్రభుత్వంలో అసమర్థ మంత్రులుగా ఉండి ఏం చేస్తారు?? గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం, దాచుకోవడానికి పరిమితం అయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలకు ప్రోటోకాల్ ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు అని క్యామ మల్లేశ్ హెచ్చరించారు.తుమ్మల నాగేశ్వరరావు క్యాబినెట్‌లో సీనియర్ మంత్రి. నలుగురు ముఖ్యమంత్రుల దగ్గర మంత్రిగా తుమ్మల వున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఒక్క బీజేపీలోనే చేరలేదు. సహకార సంఘాలకు ఆరు నెలల పదవీకాలం పొడిగించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో ఛైర్మన్‌ను రద్దు చేసి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తుమ్మల నాగేశ్వరరావుకు మేము సలహాలు ఇచ్చే స్థితిలో లేము. హైకోర్టుకు వెళ్తే పాతవారిని చైర్మన్లుగా కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. నిజంగా మీరు మొగోళ్ళు అయితే ఎన్నికలు పెట్టండి. క్యాబినెట్‌లో ఉన్న కొంతమంది మంత్రులు నాకు తెలియదు అని మల్లేశ్ ఎద్దేవా చేశారు.సర్పంచుల్లో 51.5 శాతం బీసీలు వున్నారు. ఎంపీటీల్లో 50.5 శాతం బీసీలు వున్నారు. రిజర్వేషన్ల పేరుతో ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి తప్పించుకుంటున్నారు. ఓడిపోతామనే భయంతో ఎన్నికలు పెట్టడం లేదు. ఎన్నికలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల తీర్పు కోరాలి అని క్యామ మల్లేశ్ సూచించారు.

## యువకుడితో గడిపి..అంతలోనే...

**హైదరాబాద్ :** వివాహేతర సంబంధాలు ప్రాణాలు తీస్తున్నాయి. కుటుంబాలను రోడ్డుకు ఈడ్చుతాయి. కొన్నిసార్లు హత్యలకు సైతం వెనుకాడటం లేదు. యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ అనుకోకుండా ఆత్మహత్య చేసుకుంది. వివాహిత ఉరేసుకుంటున్నది తన ఇంట్లో కావడంతో చుట్టుపక్కల వారిని సాయం అడగలేకపోయాడు. జాప్యం జరగడంతో వివాహిత ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్ లోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 21న జరిగింది.నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా రెడ్యాలకి చెందిన 38 ఏళ్ల మహిళకు వివాహమై, ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె ఇంటి సమీపంలోని నాగోలులోని అంధుల కాలనీలో బానోత్ అనిల్ నాయక్ (24)తో ఆమెకు పరిచయం ఉంది. ఈ నెల 20న మహిళ తన మూడేళ్ల కుమారుడిని ఆసుపత్రికి తీసుకెళ్తున్నానని చెప్పి అనిల్ వద్దకు వెళ్లి గడిపింది. మరుసటి రోజు, అంటే సెప్టెంబర్ 21 రాత్రి వరకు అనిల్, వివాహిత కలిసే ఉన్నారు. రాత్రి అనిల్ కూరగాయలు తెచ్చేందుకు బయటకు వెళ్లొచ్చాడు. ఇంటికి వచ్చి చూడగా బాత్రూమ్‌లోకి వెళ్లి వివాహిత గడియ పెట్టుకుంది. తలుపు తీయమని యువకుడు పదే పదే అడిగినా ఎలాంటి స్పందన రాలేదు. అతను వెంటిలేటర్ నుండి చూడగా హ్యాంగర్‌కు చీరతో ఉరేసుకుంటున్నట్లు గమనించాడు. తర్వాత, తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే వివాహిత చనిపోయి వేలాడుతూ ఉంది. ఇతరులను పిలిస్తే తమ రిలేషన్ బటయ పడుతుందని ఒక్కడే కాపాడే ప్రయత్నం చేయగా, ఆలస్యం కావడంతో మహిళ ప్రాణాలు దక్కలేదు. వివాహిత చనిపోయిందని తన ఇంట్లో కనుక భయంతో యువకుడు అనిల్ ఆత్మహత్య చేసుకోవాలని భావించాడు. ఈ క్రమంలో కత్తితో చేయి కోసుకున్నాడు. కానీ మృతురాలి మూడేళ్ల కుమారుడు ఏడుస్తూ కనిపించడంతో తన నిర్ణయం మార్చుకున్నాడు. వెంటనే చేతికి కట్టు కట్టుకుని పోలీస్ స్టేషన్ కు వెళ్లి జరిగింది చెప్పాడు. మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు నాగోలులోని పీఎస్ ఎదుట బైఠాయించారు. వివాహితను హత్య చేసిన అనిల్ ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## కులగణన లెక్కలు చెప్పండి



**హైదరాబాద్ :** కులగణన సర్వే వివరాలు బయటపెట్టకుండా తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసే కుట్ర పన్నుతుందని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలోని కుల గణన సర్వే పూర్తి వివరాలు బయటపెట్టడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఉన్న చోట రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆమె ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ప్రకటించే లోపే కులగణన సర్వే వివరాలు వెల్లడించి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. హడావిడిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తే బీసీలకు అన్యాయం చేసినట్టే అని వ్యాఖ్యానించారు. గ్రామపంచాయతీల వారీగా కుల గణన వివరాలు వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పని చేస్తుందని, రిజర్వేషన్ల పెంపు సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారుతెలంగాణ ప్రభుత్వం కొన్ని నెలల కిందటే కులగణన సర్వే వివరాలు వెల్లడించింది. ఏ కులం, మతానికి చెందిన వారు తెలంగాణలో ఎంత మంది ఉన్నారో లెక్కలు అసెంబ్లీ వేదికగా సైతం తెలిపింది. అయితే కుల గణన సర్వేను రాష్ట్ర ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కులగణన సర్వే వివరాలు బయటపెట్టకుండా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర చేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. కొన్ని రోజుల కిందట బీసీల రిజర్వేషన్లు పెంపు కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దీక్ష చేశారు. తరచుగా బీసీ సంఘాల నేతలను కలిశారు. అన్ని పార్టీల నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం మద్దతు తెలపాలని కోరారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు వివరాలు సమర్పించాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పాటు గ్రామ సర్పంచ్ ఎన్నిలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలు సమర్పించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. సంబంధిత అధికారులు రూపొందించిన జాబితా, వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించారు.

### పూర్తి కావొస్తున్న హైకోర్టు ఇచ్చిన డెడ్ లైన్

జులై నెలలో హైకోర్టు సెప్టెంబర్ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి డెడ్ లైన్ ఇవ్వడం తెలిసిందే. మరో వారం రోజుల్లో సెప్టెంబర్ పూర్తి కావొస్తుంది. బీసీ రిజర్వేషన్లను తన రాజకీయ అంశంగా తీసుకుని పోరాటం చేస్తున్న కవిత తాజాగా తెలంగాణ ప్రభుత్వంపై కుట్ర ఆరోపణలు చేశారు.  కులగణన సర్వే వివరాలు పూర్తిగా ప్రజలతో పంచుకోవాలని, గ్రామపంచాయతీల వారీగా కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రభుత్వం హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని కవిత అభిప్రాయపడ్డారు. బీసీల రిజర్వేషన్లు పెంపు కోసం తెలంగాణ జాగృతి పోరాటం ఆపదని కవిత స్పష్టం చేశారు.

## ఏ క్షణాన కూలి ఎలాంటి ప్రమాదం వాటిల్లుతుందోనని గ్రామస్తుల ఆవేదన





**కాసిపేట సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండలం గట్రావుపల్లి గ్రామపంచాయతీ సాలెగూడ గ్రామం పురాతన పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోగా గత సంవత్సరాల నుండి పాఠశాల భవనాన్ని కూల్చివేయాలని అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ అధికారులు చర్యలు చేపట్టకపోవడం పాఠశాల భవనం కూల్చివేయకపోవడం తో విసిగెత్తిపోయిన గ్రామస్తులు చివరిసారి వినతిపత్రం అందచేయాలన నిర్ణయంతో మంగళవారం కాసిపేట మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీఓ షేక్ సప్దర్ అలీ కి పాఠశాల పాత భవనాన్ని కూల్చివేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు పాత పాఠశాల భవనం సమీపం లోనే నిత్యం పిల్లలు ఆటలాడుతూ  తు ఉండడంతో ఏ సమయంలోనైనా శిథిలావస్థకు చేరిన భవనం గోడలు కూలి ఎప్పుడు ఎలాంటి ప్రమాదం వాటిల్లుతుందోననీ స్థానికులు భయాందోళనలకు గురి అవుతున్నారు ఏలాంటి ప్రమాదం వాటిల్లకముందే  కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనా నీ పూర్తిగా కూల్చివేయాలని కోరారు  అధికారులు నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టాలని  లేనియెడల గ్రామస్తులంతా చందలు వేసి తమే భవనాన్ని కూల్చి వేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిడం గణపతి పెంద్రం ప్రభాకర్  సిడం జైతు శంకర్  రవీందర్  రాం చందర్  జలపతి సావిత్ర బాయి రంభ దశావంత్ రావ్ లు పాల్గొన్నారు

## అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుంది

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ శాఖామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి




**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**

అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ శాఖామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 6 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో నూతనంగా పునరుద్ధరించబడిన మెప్మా కార్యాలయాన్ని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ కార్యాలయం 567 స్వయం సహాయక సంఘాలలోని 5 వేల 948 మంది మహిళా సభ్యులు సమావేశాలు, బ్యాంకు సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన పొందాలని, తమ కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డివైసిఎంఓను సన్మానించిన యాదవ కుల సంఘం సభ్యులు



**కోల్ బెల్ట్(ఆర్కేపీ),సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నూతనంగా డివైసిఎంఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మధు కుమార్ ను పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం గంగులు ఆధ్వర్యంలో మంగళవారం  మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డివైసిఎంఓ పట్టణ యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎలవేన గంగన్న,ప్రధాన కార్యదర్శి ఎనగంటి,ఉపాధ్యక్షులు సంగ రవి,పిల్లి సతీష్, గోగు ప్రకాష్,సంగబుచ్చయ్య,మాజీ వార్డ్ కౌన్సిలర్ పోలం సత్యం తదితరులు పాల్గొన్నారు.